తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
శనివారం
17 మే 2025
పేజీలు : 10



## అకాల వర్షాలతో..
# అన్నదాతల కాకవికాలం



- ధాన్యంబస్తాలు నాని మొలకలు వస్తున్న వైనం
- అధికారులు ఏ పొక్కల పన్నారు
- లారీలు రాక రైతన్న అగచాట్లు





**శివ్వంపేట, మే 16 (జనంసాక్షి):** సౌకార్ల చుట్టూ తిరిగి, ఆరుగాలం కష్టపడి, పంట చేతికి అంది వచ్చిందని సంతోషపడేలోపే అన్నదాతల ఆశలన్నీ వరుణదేవుడు అడియాశలు చేస్తున్నాడు. దానికి తోడు ఆరబెట్టిన ధాన్యాన్ని సకాలంలో తూకం వేయక, బస్తాలలో నింపిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కొన్ని రోజులుగా రైతులందరూ ముక్తకంఠంతో రోజు వర్షాలు పడుతున్నాయని మొర్రో అని మొత్తుకుంటున్నా అటు ఐకెపి గానీ, ఇటు సొసైటీ అధికారులు స్పందించడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి అన్నదాతలు అతలా కుతలం అయ్యారు. గోమారం, శివ్వంపేట, పెద్ద గొట్టిముక్క, చిన్నగొట్టిముక్క తదితర గ్రామాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. మరో రెండు గ్రామాలలో ధాన్యం బస్తాలు నింపి, సుతిలి కుట్టి, సరైన సమయంలో రైస్ మిల్లులకు తరలించకపోవడంతో ఈ వర్షానికి ధాన్యంతో పాటు బస్తాలన్నీ తడిసిపోయాయి. గత పది రోజులుగా రోజు అకాల వర్షాలు కురుస్తున్న ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసి ధాన్యం మొలకలు వస్తున్నాయని, దీంతో తాము నష్టపోతున్నామని రైతులు చెబుతున్న ఏ ఒక జిల్లా అధికారి ఇటు తొంగి చూసినా పాపన పోలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గోమారంలో ధాన్యం బస్తాలు సైతం వర్షానికి తడిసి మొలకలు వచ్చాయి. చాలాచోట్ల రోడ్ల పక్కన కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడవడంతో రైతులు తిరిగి ధాన్యాన్ని ఆరబెట్టుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేయాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.


**కొల్చారం, మే 16 (జనం సాక్షి ):** రైస్ మిల్లర్లు, లారీల యజమానులు కుమ్మక్కై రైతులను ఆగమాగం చేస్తున్నారు. తూకం వేసిన ధాన్యాన్ని లారీలలో తీసుకెళ్తూ రోజుల తరబడి రైస్ మిల్లుల వద్ద ధాన్యం లోడు ఖాళీ చేయకుండా నిలుపుకోవడంతో లారీల సమస్య తలెత్తింది. హమాలీల సమస్యతో రైస్ మిల్లర్లు సకాలంలో ఖాళీ చేయడం లేదని రైస్ మిల్లర్లు వాపోతున్నారు. మిగతా 4లో..

# కన్నుల పండుగగా రంగనాథ స్వామి కళ్యాణం

### హాజరైన మంత్రి దామోదర్



**జోగిపేట మే16 (జనం సాక్షి) :** భూనీల సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా సాగింది. అందోల్‌లోని శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన స్వామివారి కళ్యాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై అక్కడ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కళ్యాణంలో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రో చరణాల మధ్య జరిగిన కళ్యాణాన్ని వేలాది మంది భక్తులు హాజరై తిలకించారు. ఈ కళ్యాణాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్క్‌ఫైడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి దంపతులు జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించిన భక్తులు అన్న దానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ పూజారులు శాంపతులు ఆలయ కమిటీ సభ్యులు అందోల్ జోగిపేట గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.





# ఈవీఎంల వద్ద పటిష్ట భద్రత

### జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, మే 16 (జనం సాక్షి) :** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ మీడియాలో ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం)లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ శుక్రవారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### వర్షాలకు రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు


4లో..

**సంగారెడ్డి ప్రతినిధి, మే 16 (జనం సాక్షి):** ధాన్యం కొనుగోళ్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిర్వహణపై తీరును పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాల దృష్ట్యా రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

### మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**నంగునూరు, మే 16 (జనం సాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచి, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకుడు ఎల్లంకి వెంకట్ రెడ్డి కొద్ది రోజుల కిందట రహదారి ప్రమాదంలో మృతి చెందారు. వెంకటరెడ్డి కుటుంబానికి పార్టీ తరపున చేయించిన బీమా డబ్బులు మంజూరయ్యాయి. గురువారం రాత్రి సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరైన భీమ డబ్బులు రూ.రెండు లక్షల చెక్కును వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నంగునూరు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, పాలమాకుల పీఏసీఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## మృతుడు కుటుంబానికి శ్రావణ్ కుమార్ ఆర్థికసాయం

**రేవల్లి, మే 16 (జనంసాక్షి) :** గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన మానుపాడు పుల్లయ్య(60) అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం యస్.శ్రావణ్ కుమార్ వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి, 2000/- ఆర్థిక సహాయం చేశారు. పరామర్శించిన వారిలో వాల్ దాసు లచ్చ గౌడ్, ఎం డీ. గౌస్, బొగ్గు కుర్మయ్య, విజయ్ గౌడ్, పుల్సింగ్, అచ్యుత్, అనిల్, రామకృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మఖ్తల్ నూతన అధ్యక్షుడిగా సత్యాంజనేయులు

**మక్తల్,మే16 (జనంసాక్షి)**



లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ బీమా నూతన అధ్యక్షుడిగా సత్యాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపికలో భాగంగా సత్యాంజనేయులు పేరు మాత్రమే ప్రతిపాదించడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అంజన్ ప్రసాద్, కోశాధికారిగా ఆడెం సత్యనారాయణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సత్యాంజనేయులు తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులకు లయన్స్ బృందం ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యవర్గం 2025-26 సంబంధించినదని, ఏడాది పదవీకాలం ఉంటుందని ఎంపిక కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు డీవీ చారి, డిస్ట్రిక్ట్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, సీనియర్ సభ్యులు చంద్రకాంత్ గౌడ్, యాలాల వీరేశం, డాక్టర్ శ్రీరామ్, రమేష్ రావు, రాజుల ఆశిరెడ్డి, బి.కొండయ్య, అనుగొండ శ్రీనివాస్, కోళ్ళ వెంకటేష్, ఎ.రవి కుమార్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, ఆడెం శ్రీనివాస్, ఎమ్మార్ రవిచంద్రప్ప, నరేందర్, కట్టా వెంకటేష్, మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబవుతున్న దర్గా

◆ 18న గంధం 19న దీపారాధన



**హత్నూర, మే 16 (జనం సాక్షి)**
మండలంలోని కాసాల గ్రామ శివారులో గల హజ్రత్ ఖ్వాజా సుఫీ సయ్యద్ అజీజుద్దీన్ రిజ్వాన్ షా కాద్రీ దర్గా 13వ వార్షిక ఉర్సు ఉత్సవాలకు ముస్తాబయింది. విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి యేటా మే మాసంలో ఉర్సు ఉత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ నెల 18 వ తేదిన గంధం,సుగంధముల ఊరేగింపు, ఖవ్వాలి,19న దీపారాధన, వేద జ్ఞానామృత ఖవ్వాలి తదితర భక్తి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని వారు తెలిపారు. అనంతరం టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ. హకీం మాట్లాడుతూ కుల మతాల కతీతంగా ఉర్సు ఉత్సవాలను నిర్వహించు కోవడం వల్ల ప్రజల్లో సమైక్యతా భావం పెంపొందుతు ందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# పిఎస్, లైన్‌మెన్‌లకు ఘనంగా సన్మానం



**కృష్ణ, మే 16 (జనం సాక్షి):**
క్రిష్ణ మండలం కున్సీ గ్రామంలో పంచాయితీ కార్యదర్శి స్వామినాథన్, విద్యుత్ లైన్‌మెన్ సాయిలను గ్రామ అఖిలపక్ష నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మొన్న రాత్రి ఉరుములు మెరుపులతో పాటు గాలి బీభత్సానికి అనేక చెట్లు కూలిపోయి, కరెంటు స్తంబాలు పడిపోయి కరెంట్ తీగలు తెగి విద్యుత్ అంతరాయము కల్గిన విషయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, విద్యుత్ లైన్‌మెన్ సాయి ఇద్దరు ప్రతేక చొరవతో తీసుకోని వెంటనే పై అధికారుల దగ్గర మాట్లాడి లేబర్ తీసుకువచ్చి కూలిన చెట్లను తొలగించి అవసరమైన స్తంబాలు, వైర్‌ను సమాకూర్చి విద్యుత్‌ను పునరుద్దరిచారు. వారి చొరవను అభినందిస్తూ ఈ ఉద్యోగ ధర్మాన్ని చిత్తశుద్ధి తో నిర్వహించిన సందర్భంగా ఇలాగే కొనసాగించి అందరికి మన్ననలు పొందాలని కోరుకుంటూ, విరిద్దరి అధికారులకు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, రాంచందర్ మాస్టర్, సిద్దప్ప మాస్టర్, రుద్రప్ప, నాగేందర్,సుదర్శన్,అన్వార్, మ్యాకలి మహాదేవ్, నల్లే శ్రీనివాస్, బసప్ప సౌకర్,శరణప్ప గౌడ్, మెంబెర్ మహా దేవప్ప, సుగురప్ప, సౌకరి,ఖందొడ్డి నారాయణ, కొండా శరణగౌడ్, జనార్దన్, మాణిక్యప్ప, సబూగౌడ్,బి నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడు జడ్చర్లకు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ సాంబయ్య రాక

◆ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, మే 16 (జనం సాక్షి):**



పిసీసీ ఉపాధ్యక్షుడు, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ డి.సాంబయ్య నేడు శనివారం జడ్చర్లకు వస్తున్నారని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో సాంబయ్య మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరు కావాలని కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల బరిలో ఉన్నవారు సాంబయ్యకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ సాంబయ్య జడ్చర్లలోని చంద్రా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతారని చెప్పారు. మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి కావాలనుకొనే వారు జిల్లా కాంగ్రెస్ (డీసీసీ) కార్యాలయం నుంచి దరఖాస్తును తీసుకొని, దానిని పూర్తి చేసి, తమ ఫోటోతో పాటుగా ఇవ్వాలని కోరారు. ఈ దరఖాస్తులను అధిష్టానం పరిశీలించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని జడ్చర్ల, మిడ్జిల్, ఊర్కొండ, నవాబు పేట, రాజాపూర్, బాలానగర్ మండలాలకు చెందిన ముఖ్య నేతలు అందరూ హాజరు కావాలని అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## గర్బిణులకు వైద్య పరీక్షలు



**మల్దకల్ మే 16 (జనంసాక్షి)**
మల్దకల్ మండల కేంద్రంలోని శుక్రవారం గ్రామాలలోని గర్భవతులకు ప్రతినెల వైద్యాధికారి డాక్టర్ స్వరూప రాణి సమక్షంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బిజ్వారం ఉప కేంద్రంలోని గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి పోషకాహారం గురించి అవగాహన టికాల తల్లిపాల ప్రాముఖ్యత కుటుంబ నియంత్రణ కాన్పుకు కాన్పుకు మధ్య విరామం గురించి ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారు రక్త పరీక్ష చేయించుకోవాలన హెచ్ బి శాతంగ్రామాలలో లభించే ఆకుకూరలు కూరగాయలు పల్లి ఘట్టాలు బీట్రూటు క్యారెట్ ఖర్జూర పండ్లు తీసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ స్వరూపారాణి తెలియజేశారు.

అదేవిధంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి రాకుండా తీసుకుని జాగ్రత్తలు నివారణ చర్యలు ఉచిత రక్త పరీక్షలు చేసి అవసరమైన మందులు సరఫరా చేయబడును. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటస్వామి,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పర్యవేక్షకులు ఆయుష్ డాక్టర్ జయమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యంతో ఆలయ మనుగడ ముందుకు సాగడం లేదు

- ధర్మకర్తల ఆవేదన



**శివ్వంపేట మే 16 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని దొంతి గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ను ఎండోమెంట్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆలయ మనుగడ కష్టతరంగా మారి అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆలయ ధర్మకర్తలు తడిసిన అమరేందర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు దొంతిలోని వారి సంస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ కుటుంబం 1984లో వేణుగోపాల స్వామి పేరు మీద 242 ఎకరల భూమిని రాశామని ఆ భూముల్లో కొందరు గ్రామస్తులు పంటసాగు చేసుకుంటూ ఆలయానికి ఎంతో కొంత ఇచ్చేవారని, 1993 సంవత్సరం నుంచి కౌలు ఇవ్వడం లేదన్నారు. ఈ ఆలయానికి కనీస సౌకర్యాలు లేక ఆలయ అభివృద్ధి జరగడంలేదన్నారు. ఎండోమెంట్ ఆధీనంలో ఉన్న దేవుడి భూమిని తమ కుటుంబం నిర్మించిన ఆలయాన్ని, ఆ భూములను ఎండోమెంట్ తమకు అప్పగిస్తే, ఆలయ నిర్వహణ, అభివృద్ధి, గోశాల నిర్వహణ మేమే చేసుకుంటామని దొంతి జమీందార్లు స్పష్టం చేశారు. ఇలా చేయడం వల్ల ఆలయ కార్యనిర్వహణ సక్రమంగా ముందుకు జరుగుతుందన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి, మాకు న్యాయం చేయాలని దొంతి సంస్థానాదీషులు విజ్ఞప్తి చేశారు.

# గ్రామస్తుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతం

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు
- కోడుగల్‌లో అవగాహన



**జడ్చర్ల, మే 16 (జనం సాక్షి):** ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామస్తుల భాగస్వామ్యం అనే నినాదంతో మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు నేతృత్వంలో కోడుగల్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల బలోపేతం కొరకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడానికి గ్రామ పంచాయతీ భవనం ముందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ తరగతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవల గురించి వివరించారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపరచాలంటే తల్లిదండ్రులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని సూచించారు. ఉపాధ్యాయులు తాహేర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విశాలమైన ఆట స్థలాలు, స్వచ్ఛమైన తరగతి గదులు, ఐఫ్పి డిజిటల్ ప్యానల్ బోర్డ్స్ పౌష్టిక భోజనం ఇలాంటి అనేక సదుపాయాలతో పాటు విద్యార్థులను ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేది ప్రభుత్వ పాఠశాలలని వివరించారు. గ్రామస్తులు నవీన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఆంజనేయులు, రామ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అంజిరెడ్డి, ఎనుముల రఘుపతిరెడ్డి, నరసింహులు, వెంకటయ్య చారి ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు దేవాలయ నూతన శిఖర కలశ ప్రతిష్ఠ

### - దేవాలయ అభివృద్ధి కమిటీ



**జడ్చర్ల, మే 16 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట డాక్ (ఐబి) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ గోపుర నూతన శిఖర కలశం ఆదివారం వైభవంగా ప్రతిష్టిస్తున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ దాతల సహకారంతో కావేరమ్మపేటలో వైభవంగా నిర్మించిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత దేవాలయ నూతన గోపుర శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజ కార్యక్రమంలో దాతలు, పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని. ఉదయం నిర్వహించే గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, రక్షాధారణ మంటపరాధన, హోమం, కలశ ప్రతిష్టాపన ప్రత్యేక పూజలను విజయవంతం చేయాలని కోరారు. దేవాలయ నిర్మాణానికి, అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు



**జడ్చర్ల, మే 16 (జనం సాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేట డాక్ (ఐబి) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం నీరు రోడ్లపై నిల్వకుండా చర్యలు

**మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి**



**జడ్చర్ల, మే 16 (జనం సాక్షి):** రానున్న వర్షాకాల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలోని కాలనీ రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా తగిన చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. వచ్చే వర్షాకాలం నేపథ్యంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు కమిషనర్ లక్ష్మారెడ్డి కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం 4, 9, 10, 15, 17 వార్డులను సందర్శించి కాలనీ రోడ్లను, డ్రైనేజీలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 14 కోట్ల (డ్రైనేజీ ఫండ్) ఎమ్మెల్యే నిధుల నుండి కాలనీలలో వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 9వ వార్డు కృష్ణారెడ్డి ఇంటి వెనకాల నిల్వ ఉన్న కాలనీ డ్రైనేజీ నీటిని పరిశీలించి త్వరలో అక్కడ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. 10వ వార్డులోని పెట్రోల్ పంపు వెనకాల డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి చర్యలు చేర్పడతామని తెలిపారు. కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, సానిటరీ ఇన్స్ పెక్టర్ నాగేష్, నాయకులు శేఖర్, సందీప్, పవన్, మణికంఠ, అంజత్, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి గేదె మృతి

**మొగుడంపల్లి, మే 16(జనం సాక్షి):** మండల పరిధిలోని గుడుపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై గేదె మృతి చెందింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడుపల్లి గ్రామానికి చెందిన యేసప్ప రైతు తన గేదెలను శుక్రవారం గ్రామానికి సమీపంలోని పోలాల వెంట మేపుతున్నారు. సాయంత్రం 5:30 గంటల సమయంలో ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ షాక్ తగలడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. సమీపంలోనే ఉన్న గ్రామస్థులు వెంటనే సంఘటనా స్థలానికి వచ్చారు. సుమారు రూ.45 వేల నష్టం వాటిల్లినట్లు రైతు యేసప్ప వాపోయారు. గ్రామానికి సమీపంలో వున్న ట్రాన్స్ఫార్మర్ చుట్టు షాక్ వస్తుందని గ్రామస్తులు పలు మార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన పాటించుకోలేదని వాపోయారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరారు.



# జులై 9న కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె

**సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్**



**జడ్చర్ల, మే 16 (జనం సాక్షి):** మే 20న జరగాల్సిన కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెను జులై 9న నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ తెలిపారు. శుక్రవారం జడ్చర్ల మున్సిపల్ కార్మికుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ హాజరై మాట్లాడుతూ మే 20న జరగాల్సిన జాతీయ కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెను జూలై 9 నాటికి వేయడం జరిగిందని, దేశంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని భారత్, పాకిస్తాన్ మధ్య ప్రస్తుత ఉద్రిక్తల నేపథ్యంలో సార్వత్రిక సమ్మె తేది మార్పు చేయడం జరిగిందన్నారు. కాశ్మీర్లో జరిగినటువంటి తీవ్రవాదుల ఘాతకాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని భారత సైన్యానికి ఎల్లప్పుడూ మేమందరము సహాయ, సహకారాలు అందించి దేశ గౌరవాన్ని కాపాడడానికి కార్మిక వర్గం ముందుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని, లేబర్ కోడులకు వ్యతిరేకంగా జులై 9న నిర్వహించే కార్మిక సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే జడ్చర్ల మున్సిపల్ శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మహిళ కార్మికులు, కార్మికులపై వేధింపులు నిలిపివేయాలని హెచ్చరించారు. మే డే సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కార్మికులకు, ఉద్యోగులకు అందించిన దుస్తులు పంపిణీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, జిల్లా మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆకుల వెంకటేష్, పట్టణ కమిటీ అధ్యక్షులు మహేష్, సెక్రటరీ కృష్ణ, ఉపాధ్యక్షులు కేశవులు, అలివేలు, యాదమ్మ, శివలీల, విద్యాసాగర్, భారతి, బాలమ్మ, వెంకటమ్మ, యాదయ్య, స్వరూప, అండాలు తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

### - ఎంపీడీవోకి బిఆర్ఎస్ వినతి



**రేవల్లి, మే 16 (జనంసాక్షి)** గోపాల్ పేట గ్రామంలో నెలకొన్న సమస్యలు అయినా వీధిలైట్లు ఏర్పాటు చేయడం, తాగునీటిని అన్ని ప్రాంతాలకు కొరత లేకుండా విడుదల చేయడం, అలాగే డ్రైనేజీలన్నీ క్లియర్ చేయడం వంటి సమస్యలు పరిష్కరించాలని, ఎంపీడీవోకి గోపాల్ పేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ తరపున వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డెంగీ నివారణకు కృషి చేద్దాం

**మక్తల్, మే 16 (జనంసాక్షి)** ప్రాణాంతకమైన డెంగీ వ్యాధి నివారించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని డాక్టర్స్ అన్నారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని పిఎస్సి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏడీస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డెంగు వ్యాధి వ్యాపించే విధానం, నిర్మూలనకు తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలను వివరించారు. అనంతరం డెంగ్యూ వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి, డాక్టర్ హబీబ్, డాక్టర్ నవీన్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సమీనా, సులోచనమ్మ, సాయిబాబా, సూపర్వైజర్ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో అన్నదాతల కాకవికాలం


అకాల వర్షాలకు మొలకలు వచ్చిన ధాన్యం

కొల్చారం మండలంలోని పలు కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం తరలించడంలో ఆలస్యం అవుతుంది. లారీలు సకాలంలో రాక బస్తాలలో నింపిన ధాన్యం కురుస్తున్న అకాల వర్షాలకు తడిసి ముద్దవడమే కాకుండా మొలకలు వచ్చింది. దాంతో రైతాంగం లబోదిబోమంటున్నారు. మండల కేంద్రమైన కొల్చారంతో పాటు పైతర, రంగంపేట, రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి, చిన్నగంపూర్, రంగంపేట, ఏటిగడ్డ మాందాపూర్, తుక్కాపూర్, కోనాపూర్ గ్రామాల్లో తూకం వేసిన ధాన్యం లారీలు రాక కొనుగోలు కేంద్రాల్లో మొలకలు వచ్చింది. ధాన్యం మొలకెత్తడంతో రైతులు తిరగబోస్తూ ఆరబెట్టుకుంటున్నారు. పైతర గ్రామంలో సుమారుగా 2000 బస్తా ధాన్యం తూకం వేసినప్పటికీ లారీలు రాకపోవడంతో అకాల వర్షానికి మొలకలు వచ్చి పీచుగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకోవాలని రైతాంగం కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత కోల్పోకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తారుపాలాలు (టార్పాలిన్లు), గన్నీ సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు, ఐకెపి, శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గన్ని సంచులు,టార్పాలిన్లు వంటి అవసరమైన సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని, రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాక్టర్లు, లారీల వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమ శాతం కొంచెం ఎక్కువగా వున్నా ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లకు, డీలర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమయ్యేలా ఆన్‌లైన్‌లో ఖాతా వివరాలు సమర్థవంతంగా నమోదు చేయాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తడిసిపోకుండా ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తుగా రవాణా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. అదే కేంద్రంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జొన్నలకు ఏం.ఎస్.పి ద్వారా గిట్టుబాటు ధర రూ.3371 అందిస్తోందని, ఇది మార్కెట్లో రైతులకు వస్తున్న ధరతో పోలిస్తే రూ.1400 అధికమని తెలిపారు. ప్రతి ఎకరాకు 14 క్వింటాళ్ల మేరకు జొన్నలు కొనుగోలు చేస్తున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, పి.ఎ.సి.ఎస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**చిన్నశంకరంపేట, మే 16 (జనం సాక్షి) :** చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ యజమాన్యం సహకారంతో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి 100 మంది రోగులు డాక్టర్లతో పరీక్షలు నిర్వహించారు. ఇందులో వంద మందికి పైగా పేషంట్లను ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. కొంత మంది పైగా రోగులను హైదరాబాదుకు తరలించారు. ఈశిబిరంలో, మోకాళ్ళ నొప్పులు, షుగర్, బిపి, వంటి వారికి చికిత్స నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ రెడ్డి, కౌశిక్ రెడ్డిలు, మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్,ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, మే 16 (జనం సాక్షి)**
ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు పడే అవకాశమున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం తేమ శాతం 17 శాతం కు చేరగానే సంచుల్లో నింపి, లారీలలో వెంటనే లోడ్ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, లారీల కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపులో జాప్యం జరుగకుండా వాహనాలను వెంటనే తరలించాలని సూచించారు.

అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. కేంద్రాల వారీగా గన్ని బ్యాగులు,లారీల అవసరాన్ని ముందుగా పౌరసరఫరాల జిల్లా మేనేజర్‌కు తెలియజేసి, సమర్థవంతమైన ప్రణాళికతో సరఫరా జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం మోతాదుతో పాటు జారీ చేసిన టోకెన్ల వివరాలను వ్యవసాయ విస్తరణాధికారుల నుండి సేకరించి, తేమ శాతం వచ్చిన వెంటనే టోకెన్లు జారీ చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను సమకూర్చాలని రవాణా అధికారిని ఆదేశించారు. ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపిఎంఎస్‌లో డాటా ఎంట్రీని వెంటనే పూర్తి చేసి, రైతులకు తక్షణమే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవా లన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేసి,రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ నర్సింహులు, మండల వ్యవసాయాధికారులు, ఏపియంలు తదితరులు పాల్గొన్నారు.

# దోమకాటు వ్యాధులపై అవగాహన ర్యాలీ





### డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**రేవల్లి,మే16 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండల కేంద్రంలోని పి హెచ్ సీ లో డాక్టర్ కృష్ణకుమారి మెడికల్ ఆఫీసర్, డాక్టర్ చందపాషా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గోపాల్ పేట్‌లో శుక్రవారం డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సిబ్బందిచే గోపాల్పేట్ మండల గోపాల్ పేట్ మండల కేంద్రంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు డెంగ్యూ పట్ల అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జి. సిద్దాగౌడ్ సీ హెచ్ ఓ, ఎమ్ ఎల్ హెచ్ పీ లు, సుచిత్ర హెచ్ ఎస్, నాగమణి హెచ్ ఎస్, కౌసల్య హెచ్ ఎస్, హెల్త్ అసిస్టెంట్లులు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### మాగనూర్‌లో అవగాహన ర్యాలీ



**మాగనూర్, మే 16 (జనం సాక్షి):**
జాతీయ డెంగ్యూ దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మాగనూర్ మండల కేంద్రంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు వ్యాధుల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు అఫ్రోజ్, నాగజ్యోతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా వ్యాధుల లక్షణాలు వివరిస్తూ వాటి నివారణ చర్యలు తెలియజేశారు. ప్రధానంగా వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత ఉంటే వ్యాధులు దరి చేరవని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాణీ, తేజస్విని,యాదమ్మ,సూపర్ వైజర్ మునా వర్ ఆలి, ఫార్మాసిస్ట్‌రాఘవేంద్ర, ఎల్‌టి గోపాల కృష్ణ, ఎచ్ ఎ సత్యనారాయణమ్మ, లక్ష్మీదేవి, శారద,గిరిజ,రజినీ, అలువెలమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### లిలట్టుపల్లిలో .. అవగాహన ర్యాలీ




**బిజినేపల్లి మే 16 జనం సాక్షి**
జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దోమ కాటు వ్యాధులపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించినట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న తెలిపారు. దోమకాటుతో మలేరియా, డెంగ్యూ,చికున్ గునియా,బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు వ్యాప్తిస్తాయని,వాటి నివారణకు లార్వాదశలోనే నివారించాలని అన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నా రు. ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో, గిరిజన తండాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తేజస్విని,డాక్టర్ మేఘనా రెడ్డి, సూపర్వైజర్ బాలమణి,ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం విజయలక్ష్మి,వరలక్ష్మి ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జల వికాస పథకం పనులు వేగవంతం చేయాలి

- ఆర్ఓఎఫ్ఆర్ కింద భూమి హక్కులు కలిగి ఉన్న గిరిజన రైతులకు ఆర్థిక, జీవన ప్రమాణాల మెరుగు
- గిరిజన రైతులకు సౌర నీటిపారుదలతో సుస్థిర సాగు
- 18న మాచారం గ్రామానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాక
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**అచ్చంపేట మే 16 (జనం సాక్షి)**
నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ఇందిర సౌరగిరి జల వికాసం పథకానికి పైలట్ ప్రాజెక్టు ప్రారంభ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. అటవీ హక్కుల చట్టం ఆర్ఓఎఫ్ఆర్ కింద భూమి హక్కులు కలిగి ఉన్న గిరిజన రైతుల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మే 18న ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారని, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకం ద్వారా రాష్ట్రంలోని 2.10 లక్షల మంది గిరిజన రైతుల భూములకు విద్యుత్, సాగునీటి సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. మాచారం గ్రామంలో పైలట్ ప్రాజెక్టు ద్వారా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు కలిగి ఉన్న 27 మంది గిరిజన రైతుల 50 ఎకరాలకు సౌరశక్తితో కూడిన నీటిపారుదల అందించడానికి 16 బోర్లను వేసి స్ప్రింక్లర్ల ద్వారా నీటినందించేందుకు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం గిరిజన రైతుల ఆర్థిక, జీవన ప్రమాణాలను పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ద్వారా అందించిన గిరిజనుల భూముల్లో పళ్ళతోటల పెంపకం, అంతర్గత పంటలు, ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిర సౌరగిరి జల వికాస పథకం ద్వారా గిరిజనులు తమ భూములను సాగు చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని గిరిజనులో గణనీయమైన ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకంలో సౌరశక్తితో నడిచే నీటిపారుదల సౌకర్యం మాత్రమే కాకుండా, బిందు సేద్యం ద్వారా ఉద్యానవన పంటలకు మద్దతుతో నిమ్మ మొక్కలు, బత్తాయి మొక్కలు, మామిడి మొక్కలు, అవకాడ మొక్కలు, కొబ్బరి మొక్కలు, వెదురు మొక్కలను నాటి శాశ్వత దిగుబడి ప్రారంభమయ్యే వరకు ఇతర పంటల ద్వారా మధ్యంతర ఆదాయ మద్దతు కూడా అందించేందుకు ఈ పథకం ద్వారా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలైన అవకాడో, వెదురు, దానిమ్మ డ్రాగన్ ఫ్రూట్ అంజీర్ వంటి పంటలు గిరిజనులు సాగు చేసేందుకు కార్యచరణ రూపొందించుకొని ఉద్యాన శాఖ అధికారులు గిరిజన రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, మన్ననూర్ ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి, డీటీడీవో ఫిరంగి, డీపీవో మోహన్‌రావు, జిల్లా ఉద్యానవన అధికారులు జగన్, లక్ష్మణ్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బస్సులకు అన్ని అనుమతులు ఉండాలి

**రవాణా శాఖ అధికారి వెంకటేశ్వరరావు**



**గద్వాల్ రూరల్ మే 16 జనంసాక్షి**
విద్యాసంస్థల బస్సులకు అన్ని అనుమతులు ఉండాలని రవాణా శాఖ అధికారి వెంకటేశ్వర రావు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోనీ శుక్రవారం ప్రైవేట్ పాఠశాలల బస్సుల గురించి రవాణా శాఖ అధికారి టి.వెంకటేశ్వరరావు అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు స్కూల్ యాజమాన్యాల సమక్షంలో రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల కోసం నడిపే బస్సులు అన్నీ కూడా అన్ని అనుమతులను పొంది ఉండాలని ప్రతి బస్సు పై డ్రైవరు కండక్టర్ ఫోన్ నంబర్లు కూడా తెలియపరిచాలని బస్సులలో ప్రాథమిక ఆరోగ్య కిట్టును,అగ్నిమాపక సిలిండర్ కచ్చితంగా ఉండేటట్టు చూసుకోవాలని, బస్సు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, బస్సుల డాక్యుమెంట్స్ తప్పనిసరి అని విద్యార్థులు బస్సులో ప్రయాణించే టప్పుడు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తి స్థాయిలో బస్సు కండిషన్ ఉండేటట్లు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు చూసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు నాయక్,ఏవో రమేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**గద్వాల్ రూరల్, మే 16 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జివేశ్వర నిలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో మూడేళ్ల డిప్లమో ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్ ప్రవేశాలకు చేనేత,జౌళీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి టీ.ఎస్.సి.ఓ.రతన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో కోర్స్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 60% సీట్లు తెలంగాణ రాష్ట్రంలో చదివే విద్యార్థులకు కేటాయిం చారని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు మూడు సంవత్సరాలు కోర్స్,ఇంటర్ పాసైన విద్యార్థులు అయితే రెండు సంవత్సరాలు కోర్స్ ఉంటుందని అన్నారు.డిప్లమా అండ్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ డి.హెచ్.టీ.టీ. కోర్సు చేయడానికి సంవత్సరానికి ఫీజు 6000 ఉంటుందని, ఈ కోర్స్ మొత్తం మూడు సంవత్సరాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నెలవారిగా 2500 రూపాయలు ప్రతినెల స్టైఫండ్ అందిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఎన్. హెచ్. డి .సి. పథకం కింద నెలకు 5000 రూపాయలు అదనపు స్టైఫండ్ ఇస్తుందని అలాగే ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫాంలు ఉచితంగా అందించబడతాయని అర్హత గల విద్యార్థి,విద్యార్థినులు ఈనెల 25 వరకు ఆఖరి ఉన్నందున మీ దరఖాస్తులు అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్ టెక్స్టైల్స్ గద్వాల వారికి ఇవ్వగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య,డివో సుధా రాణి, ఏడిఓ ప్రియాంక, ఏడిఓ ఉపేందర్,క్లస్టర్ సి.డి.ఈ.మహేష్,చేనేత మాజీ ఆప్కో డైరెక్టర్ గట్టు వీరన్న,రాజోలి,ఐజ,గొర్లఖాన్దొడ్డి, మల్లంపల్లి, గట్టు, హెక్లాస్పూర్ గ్రామాల చేనేత సంఘం నాయకులు, చేనేత కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేకు గురుపీఠం ఆహ్వాన పత్రాల అందజేత

**శివ్వంపేట, మే 16 (జనంసాక్షి) :** శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో నిర్మితమైన గురుపీఠంలో వచ్చే నెల 3 నుంచి 5 వరకు జరగబోయే దత్తాత్రేయ పంచాయతనం, సాయిబాబా దేవత మూర్తుల విగ్రహ, యంత్ర ప్రతిష్టల మహోత్సవానికి రావలసిందిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, అలాగే మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిలను శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్, వారిని శుక్రవారం వేర్వేరుగా కలిసి ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, రాజేందర్ రెడ్డి, సికింద్లాపూర్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, యువ న్యాయవాదులు వజ్జ హన్మంత్, వజ్జ సాయి తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఊరడమ్మ, భవాని మాత బోనాలు





**మొగుడంపల్లి, మే 16 (జనం సాక్షి):**
మండల పరిధిలోని జాడిమల్కాపూర్ గ్రామంలో శ్రీ దుర్గా దేవి జాతర మహోత్సవం సందర్భంగా ఊరడమ్మ, భవాని మాత బోనాల మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులు నైవేద్యాలు పెట్టి అమ్మవారికి ఒడి బియ్యం మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం డప్పు చప్పుల నడుమ శివశక్తుల పునకలతో ఊరేగింపు నిర్వహించి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, గ్రామాల భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొండాపూర్ మండలానికి మంత్రులు రాక

**- ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు**



**కొండాపూర్ మే 16 (జనం సాక్షి)**
కొండాపూర్ మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలెట్ ప్రాజెక్టు, రెవెన్యూ సదస్సు, సమీక్ష సమావేశానికి నేడు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి,తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి హాజరుకానినట్లు ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు తెలిపారు. మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రులు చెప్పే సూచనలను వినాలని రైతులకు సూచించారు. అలాగే మండలంలోని నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# నవభారత్ సాక్షరతపై అవగాహన

**- ఎంపీడీవో దామోదర్**

**చిన్నశంకరం పేట, మే 16 (జనం సాక్షి)**
నవభారత్ సాక్షరతపై అవగాహన కల్పించిన్నట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యావకాశం కోల్పోయిన 15 సంవత్సరాల ఆపై పడిన నిరక్షరాశులకు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యత ప్రాథమిక విద్యతో పాటు వారి జీవన నైపుణ్యాలు నిరంతర విద్యను అందించడమే ఉల్లాస లక్ష్యమని అన్నారు. ఎంఈఓ పుష్పవేని మాట్లాడుతూ మహిళా గ్రూపులలో ఉన్నవారింటికి వెళ్లి అక్షరాశులు నిరక్ష రా సులను గుర్తించి గుర్తించిన వారి పేర్లను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని సర్వే అధికారులకు సూచించారు. ఈ సాధువుకు జిల్లా నోడల్ అధికారిగా డీఈవో రాధా కిషన్, మండల్ నోడల్ అధికారిగా పుష్ప వేణి, క్లస్టర్ అధికారిగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- బడిబాటలో ఉపాధ్యాయుల ప్రచారం**




**హత్నూర, మే 16 (జనం సాక్షి)**
మండలంలోని దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రుడును కోరారు. ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు యూనిఫాంను ఉచితంగా అంద జేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కందర్ప, విశ్రాంత ఉపాధ్యాయుడు గంగారాం,సిఆర్ పి యాదగిరి తదితరులు ఉన్నారు.

# రేషన్ సరఫరాలో అవకతవకులకు పాల్పడితే సహించేది లేదు

**చిన్న శంకరం పేట మే 16 (జనం సాక్షి)**
రేషన్ సరఫరాలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని తహసిల్దార్ మన్నన్ అన్నారు. శుక్రవారం చిన్న శంకరంపేటలోని తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి బియ్యాన్ని సక్రమంగా అందిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.




# 8 వారాలు అయినా పడని కూలీ డబ్బులు

**వ్యవసాయ కార్మిక సంఘం**



**అమరచింత, మే 16 (జనం సాక్షి)**
మండల పరిధిలో ధర్మపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి సమస్యలతో కూడిన కరపత్రాలు పంపిణి చేస్తూ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పని చేస్తున్న 8 వారాలైనా పడని కూలీ డబ్బులు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల వల్ల వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పనిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని పని ప్రదేశాలలో వాటర్ టెంట్ మెడికల్ కిట్టు ఓఆర్ఎస్ పాకెట్లు కూలీలకు సమ్మర్ ఆలవెన్స్ ఇవ్వాలని పనిచేసిన కూలిలకు 100 150 రూపాయలు మాత్రమే పడుతున్నాయని వెంటనే 8 వారాల కూలీ డబ్బులు విడుదల చేయాలని లేనియెడల కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో రోజు కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిచడం లేదని కూలీలు ఆరోపించారు. అదేవిదంగా ప్రతి వారం చేసిన పనులకు పే స్లిప్పులు ఎందుకు ఇవ్వడం లేదని ఎంపీడీవో. ఏపీవోలను ప్రశ్నించారు. కొలతల పేరుతొ తక్కువ కూలి లు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని. ప్రస్తుతం వున్న జాబ్ కార్డుల్లో కొత్త పేర్లు నమోదు చేయాలనీ డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘం మండలఅధ్యక్షులు కె శంకర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**అచ్చంపేట, మే 16 (జనం సాక్షి)**
ధాన్యం కొనుగోలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ బాధావ సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం నాడు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు రైతులు తీసుకువచ్చిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మార్కెట్లో అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను క్షుణ్ణంగా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హమాలీలు, లారీలను అదనంగా ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ఎంపిక చేసిన మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. వరి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు రైతులతో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైతులకు డబ్బుల చెల్లింపులను కలెక్టర్ అధికారులనుఅడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంకట్ అచ్చంపేట ఆర్డిఓ మాధవి, ఎమ్మార్వో చంద్రశేఖర్, డి ఎస్‌డిఓ శ్రావణ్, డిటి హేమ్లా నాయక్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకే 'ఉల్లాస్'



**ఎంఈవో బుచ్చానాయక్**

**శివ్వంపేట, మే 16 (జనంసాక్షి) :**
నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్‌ను తీసుకువచ్చిందని ఎంఈవో బుచ్చానాయక్ పేర్కొన్నారు. (ఉల్లాస్ అనగా అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ సొసైటీ) పై మండల కేంద్రమైన శివ్వంపేట లోని మండల వనరుల కేంద్రంలో శుక్రవారం ఐకేపీ వీవోఏ, సీసీలకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీ, ఏపీఎంలకు మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ పై సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుచ్చా నాయక్ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య ఉన్న నిరక్షరాశులను గుర్తించి వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి ఎంఈవో విధి విధానాలను విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ వారికి తెలియజేశారు. అలాగే గుర్తించిన నిరక్షరాశులను వెంటనే ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయవలసిందిగా ఎంఈఓ వారికి వివరించారు.

# ఎస్సీ కులం సర్టిఫికెట్‌లో దొంబర కులస్తులు



**గద్వాల్ రూరల్ మే 16 జనంసాక్షి**
జోగులాంబ గద్వాల జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ధోంబర కులం వారికి ఎస్సీ కులం సర్టిఫికెట్స్ లేనందువలన,వారి పిల్లల భవిష్యత్తు ఇబ్బంది పడాడిన పరిస్థితులలో వారి దొంబర రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉమ్మడి మహబూబ్నగర్ ఎస్సీ 57 ఉప కులాల జిల్లా అధ్యక్షుడు హొలియ దాసరి ఆకుల రామచంద్రుడు స్పందించి వారి సమస్యలను విని ఎంఆర్ఓ ఆఫీస్లో వారి సమస్యలను అధికారులకు వినిపించి కొన్ని నెలలపాటు నిరంతరంగా వినతి పత్రాలు ఇస్తూ దొంబర కులస్తుల జీవన విధానమును,వారి స్థితిగతులను వివరించి శుక్రవారం వారి కృషికి ఎస్సీ కులం సర్టిఫికెట్స్ రావడంతో హొలియ దాసరి ఆకుల రామచందర్ ఎస్సీ 57 ఉప కులాల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షునికి ఎంతో రుణం పడి ఉంటామని ధోంబర కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు దొబ్బర దివాకర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు రామచందర్ గ్రామస్తులు పాల్గొనారు.

# నెరవేరిన ఫార్మాసిస్టుల కల

## పార్మసిస్ట్‌లను, ఫార్మసీ ఆఫీసర్లుగా గుర్తింపు

## ఫార్మసిస్టులను సన్మానించిన జిల్లా వైద్యాధికారిని






**సంగారెడ్డి ప్రతినిధి, మే 16 (జనం సాక్షి)**
ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన ఫార్మాసిస్టుల కల నెరవేరింది తెలంగాణ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 71 ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఫార్మసిస్ట్ లను ఫార్మసీ ఆఫీసర్లుగా నామకరణం అమెండ్మెంట్ చేయడం జరిగింది. ఈమేరకు తెలంగాణా ప్రభుత్వం జీవో విడుదల చేసింది. శు క్రవారం సంగారెడ్డి వైద్యశాఖ కార్యాలయంలో నెలవారి రివ్యూలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా గుర్తించినందుకు ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి కేక్ కట్ చేశారు. అనంతరం ఫార్మసిస్టులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఫార్మసిస్ట్ అధికారి ప్రభు, ఈర్నా భాస్కర్ తోపాటు పలువురు ఫార్మసిస్టులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తమ కల రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఫార్మసిస్టులందరినీ ఫార్మసీ అధికారులుగా గుర్తించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఫార్మసీ అధికారులు తెలంగాణా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజ నరసింహకి, హెల్త్ సెక్రటరీ డా. క్రిస్టీనా బోన్గోతుకి డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ రవీందర్ నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు శశాంక్ దేశ్పాండే, మనోహర్ రెడ్డి, శ్రీ మహేందర్ రెడ్డి డా.రజిని, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి శ్రీవాని ఫార్మసీ ఆఫీసర్లు ప్రభు ఈర్న భాస్కర్, భీమ్రావు పాటిల్, రఘు, జ్యోతి, గుండయ్య, జనార్ధన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

**- మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ చెక్కు అందజేత**



**వెల్దండ మే 16 (జనంసాక్షి) :**
వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన సాయిబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోగా సీఎం సహాయ నిధి నుండి మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ సహకారంతో మంజూరైన రూ.60,000 విలువ చేసే చెక్కును బాధితుడికి మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, వెంకటయ్య,తుక్రమ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలి

**- మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్**

**వీపనగండ్ల మే 17 (జనం సాక్షి):** పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రతను పాటిస్తే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని అన్నారు. ఇంటితోపాటు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. దోమలను నివారిస్తే డెంగ్యూ వ్యాధిని నివారించినట్లేనని ప్రజలకు సలహా ఇచ్చారు. డాక్టర్ అఖిల్, జహంగీర్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

**- విద్యుత్తు స్తంభాలు పడిపోయి ఇరవై రోజులైనా అటువైపు చూడని అధికారులు**





**మక్తల్, మే 16 (జనంసాక్షి)**
విద్యుత్ స్తంభాలు పడిపోయి ఇరవై రోజులైనా అటువైపు చూడని విద్యుత్తు శాఖ అధికారులని గ్రామస్తులు వాపోయారు. మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో కటికేల్లి వెంకటేష్ మడ చేను దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ పక్కల గత నెల 26న ఈదురు గాలులకు పడిపోయిన విద్యుత్ స్తంభాలను ఇప్పటివరకు విద్యుత్ శాఖ అధికారులు అటువైపు చూడడం లేదని గ్రామస్తులు వాపోయారు. అసలే ఎండాకాలం పశువులకు నీళ్లు తాగుదామన్న వ్యవసాయానికి మోటార్లను వినియోగించుకుందామన్న కరెంటు లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నమని గ్రామస్తులు అంటున్నారు. ఇరవై రోజుల నుండి నుండి విద్యుత్ శాఖ అధికారులకు అడిగిన కూడా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పడిపోయిన విద్యుత్ స్తంభాలు సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కామ్రేడ్ మారోజు వీరన్నకు నివాళ్లు

**గద్వాల నడిగడ్డ, మే 16 (జనం సాక్షి)**
కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతి సందర్భంగా శు క్రవారం నాడు ఆయన చిత్రపటానికి నివాళులర్పించినట్లు సిపిఐ, ఎంఎల్ ,న్యూ డెమోక్రసీ పార్టీ గద్వాల జిల్లా నాయకులు తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ, కార్యాలయంలో, కామ్రేడ్ మారోజు వీరన్న చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. వందల సంవత్సరాలుగా పీడనకు గురైన తెలంగాణ విముక్తి కోసం ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణ మహాసభ ను ఏర్పాటు చేసి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారభించడమే కాకుండా ఏక కాలంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం దేశంలోనే అత్యున్నత, ఆదర్శవంతమైన పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపిందని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్ చూపిన సిద్ధాంత మార్గములో సామాజిక న్యాయం, బహుజన రాజ్యం కోసం దేశంలోనే వినూత్నంగా ఉద్యమాన్ని ప్రారంభించిన మారోజు వీరన్న ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాలరాజ్య స్థాపనకు కృషి చేయాల్సిన అవసరముందని అన్నారు. వీరన్న 26 వ వర్ధంతి



పురస్కరించుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, సమాజం చేయి చేయి కలిపి రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరముందనీ, సామాజిక న్యాయం, బహుజన రాజ్యం అనే నినాదంతో తెలంగాణలో ఉధృతంగా కొనసాగుతున్న ఉద్యమాన్ని వీరన్న స్ఫూర్తితో, వీరన్న సిద్ధాంతంతో మరింత శాస్త్రీయంగా ముందుకు తీసుకపోవాల్సిన అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, జమ్మి చెడు కార్తీక్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు హరీష్ కుమార్, గంజిపేట కోళ్ల అంజి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పగండ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్

**- బహుమతుల దాత - మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్**





**వెల్దండ మే 16 (జనంసాక్షి) :**
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శు క్రవారం కుప్పగండ్ల గ్రామంలో నిర్వహించారు. టోర్నమెంట్‌కు కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శ్రీ మొక్తాల శేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మొదటి బహుమతి, రెండో బహుమతి 20,000 రూపాయలు 10, 000 బహుమతులను ప్రకటించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కి సంబంధించి మొత్తం జిల్లా స్థాయి నుంచి 24 టీంలు పాల్గొనగా మొదటి మ్యాచ్ కొట్ర వర్సెస్ వెంకట్రావుపేట్ మ్యాచ్ ముక్తాల శేఖర్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు చెల్లెళ్ల అశోక్ యాదవ్, మాజీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దశరథం, మెరుగు విష్ణు యాదవ్, రియాజ్, కిరణ్, రామకృష్ణ, మధు గౌడ్ మరియు సైదులు క్రీడాకారులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన ఏఎస్ఐ చంద్రారెడ్డి

**వీపనగండ్ల, మే 17 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చంద్రారెడ్డి ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో బంధు ప్రీతికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు.

